భారతదేశ సాంస్కృతిక వారసత్వం - మేధాపరమైన జగృతి

1 మార్కు ప్రశ్నలు

1. భక్తి ఉద్యమం ప్రధాన సూత్రాలు రెండింటిని రాయండి.

జ. ఏక దేవతారాధన, సామాజిక సమానత్వం, విగ్రహాలు లేని ఆరాధన, సత్ప్రవర్తన.

2. వేదాలు ఎన్ని? అవిఏవి?

జ. 4. ఋగ్వేదం 2.యజుర్వేదం 3. సామవేదం 4. అధార్వణ వేదం

3. ప్రాచీన కాలంలోని ఆరు హిందూ తత్వ సంప్రదాయాలు పేర్కొనండి?

జ. 1. న్యాయం 2.సాంఖ్యం 3.వైశేషికం 4. యోగం 5. పూర్వమీమాంస 6. ఉత్తరమీమాంస

4. వేద కాలం నాటి వర్ణ వ్యవస్థ ఎలా ఉండేది?

జ. వేదకాలం నాటి వర్ణ వ్యవస్థలో దేశ, విదేశీ జాతులు అనేకం ఉండేవి. కాలక్రమేణా ఈ రెండు జాతుల సమ్మేళణం జరిగింది.

5. భారత సంస్కృతి ఐక్యతకు దోహదం చేసిన అంశాలు ఏవి?

జ. దేవాలయాలు, పండగలు, పురాణాలు, సంస్కారాలు, పవిత్ర నదులు మొ।।వి.

6. సింధూనాగరికత లోని రెండు ప్రత్యేక లక్షణాలు ఏవి?

జ. 1. సింధూనాగరికత పట్టణ నాగరికత

2. ప్రణాళికాబద్ధమైన నగరాలు, భవనాలు కలిగిన నాగరికత.

7. 1857 తిరుగుబాటు విఫలమవ్వడానికి కారణాలు ఏవి?

జ. సరైన నాయకత్వం లేకపోవడం, ఆయుధాలు లేకపోవడం, అన్ని ప్రాంతాలకు విస్తరించకపోవడం.

2 మార్కుల ప్రశ్నలు

1. అమరావతి శిల్పకళా విశిష్టతను తెల్పండి?

జ. 1. దక్షిణభారతదేశంలో బౌద్ధ శిల్పకళా సాంప్రదాయానికి అమరావతి పేరెన్నికగన్నది. అమరావతి ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు జిల్లాలో ఉంది.

2. ఇక్కడ స్థూప ప్రాంగణాన్ని చలువరాతితో నిర్మించారు

3. ఇక్కడ దొరికే బొమ్మలు సన్నగా, అందంగా తీర్చి దిద్దినట్లు ఉంటాయి.

4. అమరావతి శిల్పకళా సాంప్రదాయంలో పూలను ముఖ్యంగా పద్మాలను అధ్భుతంగా చిత్రీకరించారు.

2. భారతీయ సంస్కృతిని ఏకంచేసే అంశాలేవి?

జ 1. రామాయణ, మహాభారత ఇతిహాసాలు

2. కాశీ, రామేశ్వరం, హరిద్వార్, ద్వారక, పూరీ, తిరుపతి వంటి పుణ్యక్షేత్రాలు.
3. దీపావళి, దసరా, రంజాన్, క్రిస్‌మస్ వంటి పండగలు
4. గంగా, యమునా, గోదావరి, కృష్ణా, నర్మదా, కావేరి వంటి నదులు, మొ॥వి.

3. భారతీయులపై ఆంగ్ల విద్యా ప్రభావం ఏవిధంగా ఉండేది?

జ. 1. బ్రిటీష్ వారు భారతదేశంలో ప్రవేశపెట్టిన ఆంగ్ల విద్య సాంస్కృతిక పునరుజ్జీవనానికి దారితీసింది.
2. ఆంగ్లవిద్య ద్వారా భారతీయులు ఉదారవాద, హేతువాద, మానవతావాద, ప్రజాస్వామ్య భావాల్ని జీర్ణించుకున్నారు.
3. దీని ఫలితంగా 19వ శతాబ్దంలో రాజారామ్మోహన్ రాయ్, స్వామి వివేకానంద, రామకృష్ణ పరమహంస వంటి సంఘసంస్కర్తలు మతసంస్కరణ ఉద్యమాలను ప్రారంభించారు.
4. ఆంగ్ల మేధావులు రచించిన రచనలు చదవటం ద్వారా హేతువాద దృక్పథం అలవర్చుకొన్నారు.
5. ఆంగ్ల భాషను నేర్చుకున్న భారతీయులు తమ అభిప్రాయాల్ని జాతీయ స్థాయిలో ప్రచారం చేయగలిగి జాతీయోద్యమానికి నాయకత్వం వహించారు.

4. దక్షిణ భారతదేశ దేవాలయాలు గురించి రాయండి?

జ. దక్షిణ భారతదేశ దేవాలయాల నిర్మాణం పల్లవులతో ప్రారంభమైంది.
1. పల్లవ నరసింహవర్మ మహాబలిపురాన్ని నిర్మించి ఏడు పగోడాలను నిర్మించారు.
2. 1009లో రాజ రాజ చోళుడు తంజావూరులో బృహదీశ్వరాలయాన్ని నిర్మించారు.
3. రాజేంద్రచోళుడు గంగైకొండ చోళపురంలో మరో శివాలయం నిర్మించారు.
4. హోయసాలులు హళేబీడులో హోయ సాలేశ్వరాలయాన్ని నిర్మించారు.
5. విజయనగర పాలకుడైన శ్రీ కృష్ణదేవరాయలు హంపీలో విఠలాలయాన్ని హజరా రామాలయాన్ని, విరూపాక్షాలయాన్ని, కృష్ణస్వామి ఆలయాన్ని నిర్మించారు.

4 మార్కుల ప్రశ్నలు

1. భారతదేశంలో సాంస్కృతిక ఐక్యతకు దోహదపడ్డ అంశాల గురించి రాయండి?

జ. భారతదేశంలో ఎన్ని వైవిధ్యాలున్నా సాంస్కృతిక ఐక్యత నెలకొని ఉంది.
సాంస్కృతిక ఐక్యతకు దోహదం చేసే అంశాలు:
1. సాంస్కృతిక ఏకత్వభావన ప్రాచీన కాలం నుంచి మన మహర్షుల్లోను, కవుల్లోను కన్పిస్తుంది. వారు దేశాన్ని భరతవర్షం, భరతఖండంగా పేర్కొన్నారు.

2. రామాయణ, మహాభారత ఇతిహాసాలు భారతీయుల్లో ఏకత్వభావాన్ని ప్రేరేపిస్తున్నాయి.
3. ప్రాచీనకాలంలో సంస్కృత భాష, నేడు హిందీ మొదలైన భాషలు ఐక్యతను పెంపొందిస్తున్నాయి.
4. కాశీ, హరిద్వార్, తిరుపతి, రామేశ్వరం, ద్వారక, పూరి వంటి పవిత్ర స్థలాలు భారతీయుల్లో ఏకత్వాన్ని పెంపొందిస్తున్నాయి.
5. దీపావళి, దసరా, రంజాన్, క్రిస్‌మస్ వంటి పండుగలు అన్ని మతాల వారు జరుపుకోవడం వల్ల అవి సాంస్కృతిక సామరస్యాన్ని పెంపొందిస్తున్నాయి.
6. గంగా, యమున, కృష్ణ, గోదావరి, నర్మదా, కావేరి వంటి పుర్వనదులు సాంస్కృతిక సమైక్యతకు దోహదపడుతున్నాయి.
7. భారతీయులు ఉమ్మడి దేవుళ్ళను, దేవాలయాలను ఆరాధించడం వల్ల భారతదేశం తన సాంస్కృతిక సమైక్యతను నిలుపుకొంటోంది.
8. అలాగే ప్రతి భారతీయుడు వివిధ దశల్లో నిర్వహించే కొన్ని సంస్కారాలు, విధులు, ఉమ్మడి సాంప్రదాయం మీద, సంస్కృతి మీద ఆధారపడి అవి సాంస్కృతిక ఐక్యతకు కారణ భూతమౌతున్నాయి.

2. సింధూ నాగరికతను గురించి రాయండి?

జ 1. 1921 – 22వ సం॥లో పురావస్తుశాఖ వాయువ్య భారతదేశంలో జరిపిన తవ్వకాల్లో ఆర్యులకంటే ముందు కాలం నాటి నాగరికత బయటపడింది. దీన్ని సింధూ నాగరికత (లేదా) హరప్పానాగరికత అని పిలుస్తున్నారు.
2. ఈ నాగరికత ప్రస్తుత పాకిస్తాన్‌లోని సింధూ రాష్ట్రంలో ఉన్న లార్ఖానా జిల్లాలోని మొహొంజొదారో వద్ద , పంజాబ్‌లోని మాంటిగోమరీ జిల్లా హరప్పా నగర పరిసర ప్రాంతాల్లోను బయటపడింది. ఈ నాగరికత క్రీ.పూ 3,000 – క్రీ.పూ 1500 మధ్య విలసిల్లింది.
4. ఈ నాగరికత విశిష్ట లక్షణం మురుగునీటి పారుదల వ్యవస్థ. సౌకర్యవంతమైన ప్రణాళికాబద్ధమైన నగరాలు, స్తంభాలున్న సమావేశ మందిరాలు, ధాన్యాగారాలు ఉన్నాయి.
5. మహోంజోదారాలోని మహాస్నానవాటిక నగర సంస్కృతికి అత్యుత్తమమైన ఉదాహరణగా చెప్పవచ్చు.
6. వీరి ముఖ్యవృత్తి వ్యవసాయం
7. వీరు అమ్మతల్లి, పశుపతిని ఆరాధించేవారు. వీరికి పునర్జన్మ పై నమ్మకంఉంది.
8. శీతోష్ణస్థితిలో వచ్చిన తీవ్ర మార్పులవల్ల (లేదా) సింధూనది వరదలవల్ల గాని ఈ నాగరికత పతనమై ఉండవచ్చు.

3. భారతీయ శిల్పకళకు మొఘలులు చేసిన సేవల్ని వివరించండి?

జ. 1. ఔరంగజేబు తప్ప మిగిలిన మొగల్ చక్రవర్తులందరూ వాస్తుకళను పోషించారు.

2. బాబర్ అనేక మసీదులను నిర్మించాడు.

3. మొగలాయిల వాస్తు చరిత్ర వాస్తవంగా అక్బర్‌తోనే ప్రారంభమౌతుంది. అక్బర్ కాలంలో హిందూ, మహమ్మదీయ శైలుల సమ్మేళణం జరిగింది.

4. అక్బర్, ఫతేపూర్ సిక్రీలో జోధ్‌బాయి మందిరం, దివాన్-ఇ-ఆమ్, దివాన్-ఇ-ఖాస్, పంచ మహల్, జామీ మసీదు, బులంద్ దర్వాజా మొ।। వాటిని నిర్మించాడు. ఈ నిర్మాణాలు అప్పటి వాస్తు పనితనాన్ని అద్దంపడతాయి.

5. ఆగ్రాలోని అక బ్బర్‌కోట, రాజప్రసాదాలు, ఎత్తైన గోడలు, ఆకర్షణీయమైన ముఖద్వారాల్తో రాజపుత్రశైలిని ప్రతిబింబిస్తున్నాయి.

6. షాజహాన్ కాలంలో పాలరాతిని ఎక్కువగా ఉపయోగించారు. షాజహాన్ భారత-పర్షియన్ వాస్తుకళని పోషించాడు.

7. ఆగ్రాకోటలో షాజహాన్ దివాన్-ఇ-ఆమ్, దివాన్-ఇ-ఖాస్, మోతామసీదు నిర్మించాడు.

8. షాజాహాన్ నిర్మాణాల్లో తలమానికం వంటింది. ఆగ్రాలోని తాజ్‌మహల్, దీన్ని ప్రపంచ వింతలలో ఒకటిగా పరిగణిస్తారు.

4. 1857 తిరుగుబాటుకు కారణాలు ఏవి?

జ. 1857 సిపాయిల తిరుగుబాటుకు కారణాలు

1. డల్హౌసీ ప్రవేశపెట్టిన దత్తత స్వీకార పద్ధతి వల్ల సంస్థానాధిపతులు, రాజులు తమ రాజ్యాలను కోల్పోయారు. వారు తిరుగుబాటు నాయకులతో చేతులు కలిపారు.

2. ముడిపదార్థాలను ఆంగ్లేయులు ఇంగ్లాండ్‌కు తరలించుకు వెళ్లడం వల్ల కులవృత్తుల వారికి ఉపాధి కరువైంది. మధ్యతరగతి వారిలో నిరుద్యోగం పెరిగింది.

3. భారతీయ సిపాయిలు తక్కువ వేతనంతో పనిచేయవలసి వచ్చేది. ఉన్నతపదవులు భారతీయ సైనికులకు ఇవ్వకుండా యూరోపియన్లకే ఇచ్చేవారు. దీనివల్ల సిపాయిల్లో వ్యతిరేకత ఏర్పడింది.

4. ఎన్‌ఫిల్డ్ రైఫిల్ అనే తుపాకుల్లో ఆవు, పంది, కొవ్వుపూసిన తూటాలను కొరికి వాడవలసి వచ్చేది. అయితే హిందువులకు ఆవు పవిత్ర జంతువు, ముస్లింలకు పంది నీచమైనది. ఈ కారణం వల్ల సిపాయిలు తూటాలు వాడేందుకు తిరస్కరించారు.

5. తమ మతపరమైన భావనలు దెబ్బతినటంతో సిపాయిల్లో కలిగిన తీవ్రఆగ్రహామే తిరుగుబాటుకు దారితీసింది.

బహుళైచ్ఛిక ప్రశ్నలు

1. వేదాలలో అతిప్రాచీనమైనది

ఎ) యజుర్వేదం బి) సామవేదం సి) అధర్వణవేదం డి) ఋగ్వేదం

2. గాంధార శిల్పకళ ఎవరి కాలం నాటిది

ఎ) కనిష్కుడు బి) హర్షుడు సి) అశోకుడు డి) అక్బరు

3. అజంతా గుహలు ఎవరి కాలం నాటివి

ఎ) మౌర్యులు బి) గుప్తులు సి) పల్లవులు డి) కుషాణులు

4. మహాబలిపురం ఎవరి శిల్పకళకు మంచి ఉదాహరణ

ఎ) మొఘలులు బి) గుప్తులు సి) చోళులు డి) పల్లవులు

5. బృహదీశ్వరాలయం ఎక్కడ ఉంది.

ఎ) చిదంబరం బి) మహాబలిపురం సి) చెన్నై డి) తంజావూరు

6. మొఘల్ సామ్రాజ్య స్థాపకుడు

ఎ) అక్బర్ బి) బాబర్ సి) ఔరంగజేబు డి) షాజహాన్

7. బులంద్ దర్వాజా నిర్మించింది.

ఎ) హుమయూన్ బి) అక్బర్ సి) షాజహాన్ డి) జహింగీర్

8. శంకరాచార్యాలు ప్రతిపాదించిన సిద్ధాంతం

ఎ) ద్వైతం బి) మీమాంస సి) అద్వైతం డి) విశిష్టాద్వైతం

9. ప్రాచీన భారతదేశ ప్రఖ్యాత ఖగోళ శాస్త్రవేత్త

ఎ) ధన్వంతరి బి) పాణిని సి) ఆర్యభట్ట డి) వరాహమిహురుడు

10. ప్రాచీన కాలంలో మన దేశాన్ని ఏవిధంగా పిలిచేవారు

ఎ)భరత వర్షం బి) ఆర్యవర్తం సి) హిందూస్తాన్ డి) ఇండియా

11. ఆర్యసమాజ స్థాపకులు

ఎ) వివేకానంద బి) రామకృష్ణ పరమహంస

సి)వీరేశలింగం డి) దయానంద సరస్వతి

12. భారతదేశంలో సతిసహగమనం నిషేధించిన బ్రిటీష్ గవర్నర్ జనరల్

ఎ) కారన్ వాలీస్ బి) డల్హౌసీ సి) విలియం బెంటింగ్ డి) లార్డ్ కానింగ్

13. 1857 సిపాయిల తిరుగుబాటు ప్రారంభమైన ప్రదేశం

ఎ) డిల్లీ బి) మీరట్ సి) చెన్నై డి) ఆగ్రా

14. మినియేచర్ చిత్రకళను ఆదరించిన మొఘలుచక్రవర్తి

ఎ) అక్బర్ బి) బాబర్ సి) జహంగీర్ డి) షాజహాన్

15. భారతదేశంలో ఆంగ్ల విద్య ఎవరికాలంలో ప్రవేశపెట్టారు.

ఎ) కానింగ్ బి)డల్హౌసీ సి) కారన్ వాలిస్ డి) విలియం బెంటింగ్

జవాబులు

1) డి 2) ఎ 3) బి 4) సి 5) డి 6. బి 7. బి 8. సి 9. సి 10. ఎ
11. డి 12.సి 13. బి 14. సి 15. డి

ఖాళీలను పూరించండి

1. సింధూ నాగరికత తవ్వకాలను మొదట ప్రారంభించినది.....
2. మహా బలిపురం లోని దేవాలయల్ని నిర్మించిన పల్లవరాజు .....
3. చైనా యాత్రికుడైన హుయాన్‌త్సాంగ్ భారతదేశాన్ని ..... కాలంలో దర్శించాడు.
4. కుతుబ్ మినార్ నిర్మాణాన్ని పూర్తి చేసినవాడు.....
5. ఢిల్లీలో ఎర్ర కోట, ఆగ్రాలో తాజ్‌మహాల్ నిర్మించింది.....
6. మొగలాయి చరిత్రలో ..... కాలాన్ని స్వర్ణయుగం అంటారు.
7. సుప్రసిద్ధ భారతీయ వైద్యశాస్త్ర చార్యుడు.....
8. రామకృష్ణ మిషన్ స్థాపించినవాడు.....
9. అక్బర్‌నామాను రచించినది.....
10. సింధూనాగరికత కనుగొన్న సం॥ .....
11. సింధూనాగరికత విశిష్ట లక్షణం.....
12. ద్వైతంను ప్రచారం చేసింది.....
13. ఢిల్లీ ..... నది ఒడ్డున ఉంది.
14. గోపాల్‌మిత్ర జాతీయభావాలను ..... లో ప్రచారం చేశాడు.
15. బృహదీశ్వరాలయాన్ని నిర్మించిన చోళరాజు .....
16. దక్షిణ భారతదేశంలో ప్రసిద్ధమైన శిల్ప సాంప్రదాయం .....
17. ప్రసిద్ధ ఖగోళ శాస్త్రవేత్త ఆర్యభట్ట ..... కాలంలో జీవించాడు.

జవాబులు

1. సర్ జాన్ మార్షల్ 2. నరసింహవర్మ 3. హర్షుని 4. ఇల్‌టుట్‌మిష్ 5. షాజహాన్
6. షాజహాన్ 7. చరకుడు 8. వివేకానందుడు 9. అబుల్ ఫజుల్ 10. క్రీ.శ. 1921 –

22 11. పట్టణ నాగరికత 12. మధ్యాచార్యులు 13. యమున 14. బెంగాల్
15. మొదటి రాజరాజు 16. అమరావతి శిల్పకళ 17. గుప్తుల

జతపరచండి:

1. వేదనాగరికత ( ) A) గోపాల్‌మిత్ర
2. గాంధార శిల్పకళ ( ) B) వైద్య శాస్త్రవేత్త
3. ఎర్ర కోట ( ) C) ఆర్యులు
4. మినియేచర్ చిత్రకళ ( ) D) షాజహాన్
5. చరకుడు ( ) E) కనిష్కుడు
6. వార్షిక హిందూమేళా ( ) F) జహంగీర్

జవాబులు

1 – C 2 – E 3 – D 4 – F 5 – B 6 - A

2.

1. సతీ సహగమన నిషేధం ( ) A) వివేకానంద
2. తాజ్‌మహాల్ ( ) B) హలే బీడు
3. సింధూ నాగరికత ( ) C) షాజహాన్
4. హోయసలేశ్వర ఆలయం ( ) D) విలియం బెంటింగ్
5. రామకృష్ణా మిషన్ ( ) E) సర్ జాన్ మార్షల్

జవాబులు

1 – D 2 – C 3 – E 4 – B 5 – A

3.

1. ఆంగ్లవిద్య ( ) A) పాణిని
2. చికాగోమత సమ్మేళనం ( ) B) అశోకుడు
3. అద్వైతం ( ) C) విలియం బెంటింగ్
4. సారనాథ్ స్థూపం ( ) D) శంకరాచార్యులు
5. వ్యాకర్త ( ) E) వివేకానందుడు

జవాబులు

1 – C 2 – E 3 – D 4 – B 5 – A